# దొడ్ల హేమంత్‌కుమార్ టూర్స్ & ట్రావెల్స్



(ప్రధానకార్యదర్శి : ఆల్ ఇండియా యాత్రా ఆర్గనైజర్స్ & పిలిగ్రిమిస్ట్స్ వెల్‌ఫేర్ అసోసియేషన్, ఢిల్లీ)

H.O. : Shop No.NB 39, కాళేశ్వరరావుమార్కెట్ (పైభాగంలో) ఓల్డ్ బిల్డింగ్,

వస్త్రలత ఎదురుగా, **విజయవాడ-520 001**

website : www.dodlastoursandtravels.com

ఫోన్స్: S.T.D. : 0866 (O) 2422727, 2424145 (R) 2562555

Cell : 94945 31001, 94944 78234, Cell : 94400 30939

ఆధ్యాత్మిక చింతనకు ఆలవాలమై సర్వమతాల సమైక్యతారాగంలో మానవత్వ విలువలకు నిలయమై శాంతి సౌభాగ్యములతో వర్ధిలుతున్న భారతదేశము అందుగల పుణ్యక్షేత్రములను ప్రజలచేత సందర్శింపచేసి వారి జీవితాలలో వెలుగులునింపి శాంతిమార్గంలో పయనింప చేయడానికి వీలుగా, గత **58** సంవత్సరాల నుండి తీర్థయాత్రల రంగంలో ముందుండి సమగ్రసేవలనందిస్తున్న ఏకైక అగ్రశ్రేణి సంస్థ నిర్వహణలో పాల్గొనమని ఆహ్వానిస్తున్నాము.

ఆపేక్షాపరులు మిడిమిడి జ్ఞానంతో తక్కువ ఛార్జీలతో ప్రలోభపెడతారు. మంచి పేరెన్నికగల యాత్రాసర్వీసుల నిర్వహణలోనే పాల్గొని యిలాంటి మంచి అవకాశాన్ని సద్వినియోగపరచుకోండి.










సంక్రాంతి పుణ్యకాలంలో గంగాసాగరసంగమ స్నానంచేసి పుణ్యఫలాలు పొందండి...

**14 రోజులు - 14 క్షేత్రములు - 5,500 కి.మీ.**

పూరి, కోణార్క్, భువనేశ్వర్, జైగోపాల్, ధవళగిరి, జాజ్‌పూర్ శక్తిపీఠం, వైద్యనాథ్ జ్యోతిర్లింగము, గౌహతి, కామాఖ్య శక్తిపీఠం, నవద్వీపం, తారకేశ్వరం, మాయాపురి, ప్రద్యుమ్నే శృంఖలాదేవి శక్తిపీఠం, గంగాసాగర్, కోల్‌కత్తా మొ॥

# గౌహతి - గంగాసాగర్ - వైద్యనాధ్ యాత్ర

**ది. 2-1-2020**
**గురువారం**
**బయల్దేరును**



**ది. 16-1-2020**
**గురువారం**
**తిరిగి చేరును**

పోనురాను స్లీపర్‌క్లాస్ రైలులో (పూర్తిబెర్తు) బస్సుఛార్జీలు, ఉదయంపూట కాఫీ, టిఫిన్, రెండుపూటలా శాకాహార భోజనం, వసతిఛార్జీలతోసహా టిక్కెట్టు 1కి. రూ. **30,996/-**

టిక్కెట్టు 1కి. అడ్వాన్సు రూ.**10,002/-**లు.

**ప్రతి ఒక్కరు రైలు టిక్కెట్టు నిమిత్తం 4 నెలలు ముందుగా అడ్వాన్సు కట్టి తమ టిక్కెట్టును రిజర్వు చేసుకొనకోర్తాము.**

# గంగాసాగర్

భగీరధుని ప్రయత్నంతో హిమాలయములనుండి ప్రారంభమైన గంగానది ఉత్తర భారతదేశాన్ని సస్యశ్యామలం చేస్తూ చివరికి కలకత్తాకు 135 కి.మీ. దూరంలో సాగర గర్భములో సంగమిస్తుంది. సంక్రాంతి పుణ్యకాలంలో సముద్రము 3 మైళ్ళు వెనక్కి వెళ్లి కపిల మహాముని ఆశ్రమ దర్శనం కల్గిస్తుంది. ఈ యాత్రకు దేశం నలుమూలలనుండి లక్షలాదిమంది భక్తులు, సాధువులు, సన్యాసులు, దిగంబరులు, పైగంబరులు మొదలగువారు వచ్చి పుణ్యస్నానములు ఆచరించి జన్మను సార్ధకం చేసుకుంటారు.

# గంగావతరణ గురించి ...

పూర్వము సగర చక్రవర్తి అశ్వమేధయజ్ఞము తలపెట్టి దేశంమీదకు యజ్ఞపశువును వదిలి దానివెంట తన 64 వేలమంది కుమారులను పంపిస్తాడు. సగరుడు యజ్ఞమును పూర్తి చేసిన యెడల తమ పదవికి ముప్ప వస్తుందని భయపడిన దేవేంద్రుడు, ఏదో మాయోపాయంతో ఇంద్ర పదవిని దక్కించుకొనాలనే తపనతో రాకుమారులను ఏమార్చి అశ్వమును పాతాళ లోకములోగల కపిల మహాముని ఆశ్రమములో బంధించి వేశాడు. అశ్వము కనిపించక పోవడంతో కంగారుపడిన రాకుమారులు ముల్లోకాలను గాలించి చివరకు పాతాళ లోకంలో బంధించబడిన అశ్వమును కనుగొని ఆనందించారు. తపోదీక్షలో వున్న మహామునిని దొంగగా భావించి దమ్ములుంటే తమతో యుద్ధంచేసి గెలవమని లేని పక్షంలో అశ్వాన్ని విడిచిపెట్టమని కోరారు. మునినుండి ఏవిధమైన సమాధానం రాకపోవడంతో పెద్ద పెద్ద అరుపులు, కేకలతో ఆ ప్రాంతమంతా ప్రతిధ్వనింపజేశారు. అయినా సమాధానం లేదు. రెచ్చిపోయిన రాకుమారులు విగత జీవుల శరీరాల్ని విసిరి పుల్లలతో పొడిచి నానా చిత్రహింసలకు గురిచేసి తపో భంగం కల్గించారు. తపోభంగం చెందిన కపిల మహాముని ఉగ్రుడై తన తీక్షణ దృష్టితో 64 వేలమంది రాకుమారులను బూడిదరాసులుగా మార్చారు. సగర చక్రవర్తి వంశమువారు ఎవరైన ఈ బూడిదరాసులపై పవిత్ర గంగాజలాన్ని ప్రవహింపచేసిన వారికి పుణ్యలోకాలు ప్రాప్తిస్తాయని వరమిచ్చారు. సగర చక్రవర్తి మునిమనవడు భగీరథ మహాముని తన తపోశక్తి చేత తమ పూర్వీకుల గతిని తెల్సుకుని గంగమ్మను ప్రసన్నం చేసుకొనుటకు తపమాచరించి గంగను బూడిదరాసులపైన ప్రవహింపచేసి పుణ్యప్రాప్తి కల్గించినట్లు ఐతిహ్యాము కలదు. ఈ కారణంచేతనే గంగావతరణం జరిగిందని పురాణగాథల వల్ల తెలుస్తుంది.




2రో॥ **పూరి జగన్నాథ్** జగద్గురు ఆదిశంకరాచార్యులవారిచే కీర్తించబడిన చారుధాములలోని తూర్పున వెలసిన థామము. సముద్రస్నానం, జగన్నాథ, సుభద్ర, బలరాముల దర్శనం. పూరి దేవాలయం చాలాగొప్పది. ఇచ్చట జాతి, మత, కుల ప్రసక్తి లేకుండా దైవ ప్రసాదాన్ని ఒకేచోట గుమిగూడి సర్వులు స్వీకరిస్తారు. అందువలన సర్వం జగన్నాథం అను పేరు సార్థకమయ్యింది. ప్రతి పన్నెండు సంవత్సరముల కొకసారి జగన్నాథ, బలరాముల విగ్రహాల్ని కొయ్యతో నిర్మించి, ఆగమశాస్త్ర ప్రకారం తిరిగి ప్రతిష్ఠిస్తారు. ప్రతి సంవత్సరం ఆషాడ మాసంలో రథయాత్ర వైభవోపేతంగా జరుగుతుంది. పూరి రథయాత్రకు దేశం నలుమూలల నుండి యాత్రికులు వస్తారు.

**కోణార్క్** కోణార్క్ సూర్యదేవాలయం జగత్ ప్రసిద్ధి చెందినది. సూర్య భగవానుడు ఏడు గుర్రాలతో కూడి రథారూఢుడైవున్నట్టు నిర్మింపబడిన గొప్ప రథాకృతిగల దేవాలయం యిది.










**భువనేశ్వర్** ఇది ఒరిస్సా రాష్ట్ర రాజధాని, అందమైన నగరం టెంపుల్ సిటీ ఆఫ్ ఇండియా, లింగరాజాలయం, భువనేశ్వరి మాత, ముక్తేశ్వర్ మందిరం దర్శనీయములు. శిల్ప సంపదకు ఈ దేవాలయాలు మచ్చుతునకలు.

**ధవళగిరి** కళింగ యుద్ధానంతరం అశోక చక్రవర్తి బౌద్ధమతము స్వీకరించిన ప్రదేశము.

**జై గోపాల్** శ్రీ గోపాలస్వామి దర్శనం.

1రో॥ **జాజ్‌పూర్** ఓడ్యానాం గిరిజాదేవి అష్టాదశ శక్తి పీఠములలో 11వ శక్తిగా వెలుగొందుతుంది. గిరిజాదేవి దర్శనం,వైతరణీ నది స్నానం, పితృదేవతలకు పిండ ప్రదానం చేయుట.

1రో॥ **వైద్యనాథ్** చితాభూమౌ వైద్యనాథంచ ద్వాదశ జ్యోతిర్లింగములలో ఒకటైన వైద్యనాథస్వామి దర్శనం. దశకంఠ రావణ బ్రహ్మకు తెగిన తలలను మహాశివుడు వైద్యంచేసి తిరిగి అతికించెనని అందుచేతనే వైద్యనాథమని భక్తుల సర్వరోగములు నశించి ఆరోగ్యం పొందగలరని ప్రతీతి.

1రో॥ **తారాపీఠ్** వశిష్టమహాముని సతీదేవిని "మా" తారాదేవి రూపములో కొలిచిన ప్రదేశము. తాంత్రిక పూజలు నిర్వహించేవారు "మాతారా"ను ఎక్కువ కొలుస్తారు. మరొక ఐతిహ్యం ప్రకారం గరళము వలన పరమశివుని కంఠమునందు కలిగిన బాధను సతీదేవి 'మా' తారా రూపములో పాలిచ్చి నివారించిన ప్రదేశము. పశ్చిమ బెంగాల్‌లోని కలకత్తా కాళికాదేవితో సరిసమానమైనటువంటి శక్తిపీఠం.

2 రో॥ **గౌహతి** హరిక్షేత్రే కామరూపిణి, కామాఖ్యాదేవి అమ్మవారు, గౌహతి నగరమునకు 8 కి.మీ. దూరమున నీలాచల్ పర్వతముపైన ఉన్నది. బ్రహ్మపుత్రానదీ తీరమున సతీదేవి యొక్క యోని భాగము పడిన చోటుగాను, అష్టాదశ శక్తి పీఠములలో ఒకటిగాను విరాజిల్లుతున్న మహామాతగాను ప్రాశస్త్యమును కల్గివున్నది. కామదేవర రతీదేవుల దేవాలయములు నిర్మించబడినవి. మహాశివుడు మూడవ నేత్రమును తెరచి మన్మథుని భస్మముచేసిన చోటుగాను ఐతహ్యము కలదు. అమ్మవారు ఋతుసమయం (బహిష్టు)లో దేవాలయమును నాల్గు రోజులు మూసివేయడం ఆనవాయితీ కలదు.

2 రో॥ **గంగాసాగర్** గంగానది సముద్రంలో కలసినచోటు. సంక్రాంతి పుణ్య స్నానములు, కపిల మహాముని ఆశ్రమము. తల్లికి ఇచ్చిన మాట ప్రకారము కపిల మహాముని సంక్రాంతి పుణ్యకాలములో మూడు రోజులు మాత్రమే దర్శనమిస్తానని వరము ఇచ్చెనట. ఆ ప్రకారం లక్షలాది మంది భక్తులు వచ్చి దర్శిస్తారు. మహాముని భక్తుల కోర్కెలు తీరుస్తారని ప్రతీతి. ప్రద్యుమ్నే శృంఖలాదేవి 14వ శక్తిపీఠం సముద్రంలో సంగమించినట్లు తెలుస్తుంది.












2 రో॥ **కొల్‌కత్తా** భారతదేశ అతిపెద్ద నగరం, పశ్చిమబెంగాల్ రాష్ట్రరాజధాని, హుగ్లీనది స్నానం, కాళీఘాట్ దర్శనం, కాళీమాత నగరం కలకత్తా. ఇది 52వ శక్తిపీఠం, దక్షిణేశ్వరం, బేలూరుమఠ్, విక్టోరియా మెమోరియల్, బిర్లాప్లానిటోరియం, పార్శ్వనాథ్ మందిరం మొదలగునవి దర్శించుట.

1రో॥ **మాయాపురి** శ్రీశ్రీ నామావతారమూర్తులగు శ్రీ గౌరాంగ లేక శ్రీ చైతన్య మహాప్రభువుల యొక్క జన్మస్థానము. ప్రపంచ వ్యాప్తంగా విస్తరించినటువంటి హరేరామ హరేకృష్ణ (ఇస్కాన్) సంస్థయొక్క ప్రధాన స్థావరం ఇది. రాధాకృష్ణ మందిరము, స్వామి ప్రభుపాద సమాధి మొదలగునవి దర్శించుట.

**నవద్వీపం** శ్రీశ్రీ నామావతారమూర్తులగు శ్రీ గౌరాంగ లేక శ్రీ చైతన్య మహాప్రభువులు నడయాడిన ప్రదేశం. పాండిత్యమునకు ప్రఖ్యాతము. సర్వదార్శనిక పండిత ప్రకాండుల ప్రదేశము. నిత్యము వేలాదిమంది భక్తులచేత, రాత్రి పగలు తెంపు లేకుండా భగవన్నామ సంకీర్తన జరుగు భజనశాల కలదు.

1రో॥ **తారకేశ్వరం** వేలకు వేలు భక్తులు వచ్చి తారకేశ్వరుని దర్శిస్తారు. ముఖ్యముగా వ్యాధి గ్రస్థులు స్వామివారికి సేవలను అందించిన యెడల రోగ నివారణ జరుగుతుందని ప్రతీతి.










**కోల్‌కత్తా, నవద్వీపం, మాయాపురి, తారకేశ్వరం, ప్రద్యుమ్నే శృంఖలాదేవి మొదలగువాటితో**

# 8రో॥ కోల్‌కత్తా - గంగాసాగర్ యాత్ర

**ది. 08-1-2020**
**బుధవారం బయల్దేరును**



**ది. 15-1-2020**
**బుధవారం తిరిగి చేరును**

పోనురాను స్లీపర్‌క్లాస్ రైలులో (పూర్తిబెర్తు) బస్సుఛార్జీలు, ఉదయంపూట కాఫీ, టిఫిన్, రెండుపూటలా శాకాహార భోజనం, వసతిఛార్జీలతోసహా టిక్కెట్టు 1కి. రూ. **18,999/-**
టిక్కెట్టు 1కి. అడ్వాన్సు రూ. **8,001/-** లు.

**గమనిక :** గంగాసాగర్ వెళ్ళి వచ్చుటకు స్టీమర్ చార్జీలు యాత్రికులే భరించవలయును.